ఎస్సీ వర్గీకరణ తీర్పు పట్ల హర్షం

చర్లపల్లి: లోయర్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ, తెలంగాణ బేడ బుడగ జంగం హక్కుల దండు రాష్ట్ర అధ్యక్షుడు హనుమంత్ తదితరులు

జవహర్‌నగర్‌లో అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

- పలుచోట్ల మిన్నంటిన సంబురాలు
- అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు
- పాల్గొన్న దళిత సంఘాలు

మల్కాజిగిరి సర్కిల్ ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మాట్లాడుతున్న కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి

చర్లపల్లి, ఆగస్టు 2: ఎస్సీ వర్గీకరణను తక్షణమే దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని సుప్రీం కోర్టు ధర్మాసనం తీర్పు ఇవ్వడం పట్ల దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. వర్గీకరణ అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో స్వాగతిస్తూ ట్యాంక్‌బండ్‌పై ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగతో కలిసి తెలంగాణ బేడ బుడగ జంగం హక్కుల దండు రాష్ట్ర అధ్యక్షుడు హనుమంత్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ బేడ బుడగ జంగం హక్కుల దండు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కృష్ణ, వెంకట్‌స్వామి, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

- **కీసర:** కీసరలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి మండల అంబేద్కర్ సంఘం, ఎమ్మార్పీఎస్, మండల దళిత సంఘం ఆధ్వర్యంలో మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సుదర్శన్ క్షీరాభిషేకంచేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు శ్రీనివాస్,శ్రీనివాస్‌రావు,రాజలింగం,బాల్‌రాజ్, నర్సింహ,మల్లేశ్, జంగయ్య, రవీందర్, శ్యాం, ముత్యాలు, మల్లేశ్, సాయిలుఉన్నారు.
- **మల్కాజిగిరి:** మల్కాజిగిరి సర్కిల్ ఆనంద్ బాగ్‌లో ఎస్సీ వర్గికరణకు సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు రావడంతో కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.
- **కాప్రా:** ఈసీఐఎల్ చౌరస్తాలో ఇంద్రయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.
- **జవహర్‌నగర్:** సుప్రీంకోర్టులో ఎస్సీల వర్గీకరణ తీర్పు జస్టీస్ చంద్రచూడ్ నేతృత్వంలో వెలవరించడంతో ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్,ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం అంబేద్కర్ చౌరస్తాలో మందకృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి సంబురాలు చేసుకున్నారు. అనంతరం అంబేద్కర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో వెంకటేష్, శ్రీనివాస్, ప్రకాశ్, యాకస్వామి, ఆనంద్, నర్సయ్య, కన్నయ్యరాజు, శ్రీనివాస్, పరశురాం, శ్రీనివాస్, సునీల్, ఐలయ్య,నరేందర్, ఎల్లస్వామి పాల్గొన్నారు.
- **మల్లాపూర్:** ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం సంతోషక రమని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షురాలు ఎన్. భాగ్యమ్మ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జ్యోతి మాదిగ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం హెచ్‌బీకాలనీ రాజీవ్‌నగర్‌లో మహిళా నాయకురాళ్లతో స్వీట్లు తినిపించుకుంటు సంబరాలు చేసుకున్నారు.

సమగ్ర జ్వర సర్వే నిర్వహించాలి

సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా

మేడ్చల్, ఆగస్టు 2 : సీజనల్ వ్యాధుల దృష్ట్యా సమగ్ర జ్వర సర్వేలు నిర్వహించాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం అత్యవసర సమీక్షా సమావేశాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లైన్ శాఖ సమన్వయంతో ప్రత్యేక వ్యూహాలతో వెక్టర్ ద్వారా సక్రమించే వ్యాధులను నివారించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం విధిగా డ్రైడే నిర్వహించాలని ఆమె ఆదేశించారు. మందుల నిల్వలపై ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు. డీఎంహెచ్‌వో రఘునాథ స్వామి మాట్లాడుతూ మందుల గడువు తేదీలను ప్రతి రోజు తనిఖీ చేయాలని, ఎన్‌సీడీ నివారణకు 24 గంటలు మందులు అందుబాటులో ఉంచాలని వైద్య, ఆరోగ్య అధికారులు, సిబ్బందికి సూచించారు. వచ్చే వారంలోగా ఖాళీగా ఉన్న ఆరు స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీ చేయనున్నట్టు తెలిపారు. డెంగీ రిపోర్టులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, ప్రస్తుతం డెంగ్యూ పాజిటివిటీ రేట్ 6.7గా ఉందని చెప్పారు. శిబిరంలో కనీసం 100 మంది రోగులకు పరీక్షలు నిర్వహించాలన్నారు. రెండు ఔట్ పేషెంట్ రిజిస్టర్లు, రెండు రెఫరల్ రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. ప్రతి ఏఎన్ఎం నిర్దేశిత ప్రాంతాల్లో 50 ఇండ్ల సర్వే పూర్తి చేయాలన్నారు. ఈనెల 6వ తేదీన జవహర్‌నగర్ పీహెచ్‌సీలో, 8న బాలానగర్ పీహెచ్‌సీలో, 13న మల్కాజిగిరి పీహెచ్‌సీ, షాపూర్‌నగర్ పీహెచ్‌సీలో క్యాన్సర్ అవగాహన శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరాలను ప్రజలకు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని వైద్యాధికారులకు ఆదేశించారు.

ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం..

మచ్చ బొల్లారం డివిజన్‌లో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న జోనల్ కమిషనర్ అపూర్వా చౌహాన్

మల్కాజిగిరి, ఆగస్టు 2: ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వా చౌహాన్ అన్నారు. శుక్రవారం అల్వాల్ సర్కిల్‌లోని మచ్చ బొల్లారం, వెంకటాపురం, అల్వాల్ డివిజన్‌లలోని కాలనీలు, బస్తీలలో జడ్సీ పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ్సీ అపూర్వ చౌహాన్ మాట్లాడుతూ సీసీ రోడ్లు, బాక్స్ డ్రైన్ నిర్మాణపనుల ప్రతిపాదనలు ఉన్నాయని అన్నారు. త్వరలో అభివృద్ధిపనులను చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరద ముంపు రాకుండా చర్యలు..

సంతోషిమాత కాలనీలో నాలా పూడికతీత పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సునీతాశేఖర్ యాదవ్

మల్కాజిగిరి, ఆగస్టు 2: వరద ముంపురాకుండా చర్యలు తీసుకుంటున్నామని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీతాశేఖర్ యాదవ్ అన్నారు. శుక్రవారం సంతోషిమా కాలనీ వద్ద నాలా పూడికతీత పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీతాశేఖర్ యాదవ్ మాట్లాడుతూ వర్షాకాలంలో కాలనీలు ముంపునకు గురవుతున్నాయని అన్నారు. బాక్స్ డ్రైన్‌లతో సమస్య శాశ్వతంగా పరిష్కరం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ మదురిమ తదితరులు పాల్గొన్నారు.

కాశీ పూజకు మేడ్చల్‌లో శివ లింగాల తయారీ

మేడ్చల్, ఆగస్టు 2 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాశీలో నిర్వహించే పూజకు మేడ్చల్‌లో శివలింగాలను తయారు చేశారు. అయ్యప్ప ఆలయంలో భక్తులు 40వేల శివలింగాలను తయారు చేశారు. రెండు నెలల పాటు భక్తులు, మహిళలు నిత్యం నిష్టతో ఆలయంలో శివలింగాలను మట్టితో తయారు చేశారు. నవంబరు 4 నుంచి 13వ తేదీ వరకు కాశీనగరంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించే కోటి శివ లింగాల పూజా కార్యక్రమానికి పట్టణానికి చెందిన ఆర్యవైశ్య కుటుంబాలకు చెందిన వారు ఈ లింగాలను తయారు చేశారు. శుక్రవారం తయారు చేసిన లింగాలను కాశీకి తరలించడానికి అందజేశారు. కార్యక్రమంలో ఆలయ గురుస్వామి రాజేశ్వర గుప్తా, శివకుమార్, రాజేశ్, పట్టణ ఆర్యవైశ్య కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం

జవహర్‌నగర్, ఆగస్టు 2: జవహర్‌నగర్ ప్రజలు భూగర్భ డ్రైనేజీలు లేక అవస్థలు పడేవారని, కాలనీలు ఏర్పడి ఏండ్లు గుడుస్తున్నా ప్రగతికి నోచుకోలేదని, దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని మేయర్ శాంతి అన్నారు. కార్పొరేషన్ పరిధి3వ డివిజన్ కార్పొరేటర్ రోజాశ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 4.5లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్ శారదమనోధర్‌రెడ్డి, నాయకులు అశోక్, రాజు, వెంకటేశం, శ్రీనివాస్, సాయికుమార్, కనకయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓహెచ్‌ఆర్ఎస్‌ల నిర్మాణానికి స్థల పరిశీలన

మేడ్చల్, ఆగస్టు 2: మేడ్చల్ మున్సిపాలిటీలో ఐదుఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి అమృత్ 2.0లో భాగంగా నిధులు మంజూరయ్యాయి. ఆ నిధులతో చేపడుతున్న ట్యాంకుల నిర్మాణానికి ప్రజా ఆరోగ్య శాఖ డిప్యూటీ ఇంజినీరు యాదయ్య శుక్రవారం స్థల పరిశీలన చేశారు. చైర్‌పర్సన్ మర్రి దీపికా రెడ్డి, స్థానిక కౌన్సిలర్లతో కలిసి ఆయన 6, 8, 10, 11, 14 వార్డుల్లో స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ నీటి సౌకర్యాలను మెరుగు పర్చడానికి అమృత 2.0లో రూ.38 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. సాధ్యమైన తొందరగా పనులు ప్రారంభించిన డీఈని కోరామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మణికంఠ గౌడ్, నాగరాజు, శివకుమార్ యాదవ్, సుహాసిని, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, డీఈ విజయలక్ష్మి, వర్క్ ఇన్‌స్పెక్టర్ విగ్నేశ్, మెగా ఇంజినీరు సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కీసర, ఆగస్టు 2: కీసరలో ముస్లిం వెంచర్‌లో రూ. 10లక్షలతో సీసీ రోడ్డు వేస్తున్నారు. గత ఆరు నెలల క్రితం ఆర్‌అండ్‌బీ నిధుల కింద సీసీ రోడ్డు కోసం రూ. 10లక్షలు మంజూరు చేశారు. ఆ నిధులతో శుక్రవారం ఆర్‌అండ్‌బీ అధికారులు సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఆ కాలనీల్లో మొత్తం సీసీ రోడ్డు పనులు వేయాలని ఆ కాలనీ ప్రజలు కోరుతున్నారు.

కీసరలోని ముస్లిం వెంచర్‌లో వేస్తున్న సీసీ రోడ్డు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఘట్‌కేసర్,ఆగస్టు2: పోచారం మున్సిపాలిటీ నారపల్లి ప్రాంత పరిధిలోని సం స్కృతి టౌన్‌షిప్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధి లో శనివారం ఉదయం 11నుంచి11:30 గంటల వరకు అన్నోజిగూడ,ఎస్ఎల్ఎన్ కాలనీ,ఎల్ఐజీ కాలనీ, జైపూర్,సత్యనగర్, సాయినగర్ కాలనీ,ఇందిరానగర్ ప్రాంతా ల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ వి. ప్రదీప్‌కుమార్ తెలిపారు. మధ్యాహ్నం 12 నుంచి 12:30 గంటల వరకు జోడిమెట్ల ఫీడర్ పరిధిలోని జోడిమెట్ల ,అన్నానగర్, కాకతీయనగర్,డాక్టర్స్ కాలనీ,అరుంధతి, స్వర్ణగిరి,వాసవీ కాలనీలు,చౌదరిగూడ గ్రా మం, 12:30 నుంచి 1గంట వరకు ఆర్‌జికె కాలనీ,సూర్యనగర్, మయూరీ డవలపర్స్ ప్రాంతాల్లో,1:30 నుంచి 2గంటల వరకు కొ రైముల,మక్త,వెంకటాపురం,తెనుగుగూడెం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రదీప్ తెలిపారు.

చర్లపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో..

చర్లపల్లి: చర్లపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ నాగారం ఫీడర్ పరిధిలోని రెడ్డి కాలనీ, చక్రీపురం, కటింగ్ కాలనీ, టీచర్స్ కాలనీ, మారుతినగర్, మధురానగర్, ద్వారకానగర్ తదితర ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం 12నుంచి 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ పృథ్వీరాజు కోరారు.

ఓల్డ్ సఫిల్‌గూడ ఫీడర్ పరిధిలో..

నేరేడ్‌మెట్ : వినాయకనగర్ సబ్ స్టేషన్ ఓల్డ్ సఫిల్‌గూడ ఫీడర్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివస్తున్నట్లు ట్రాన్స్ కో ఏఈ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్‌లోని శివపురి కాలనీలో ఉదయం 11గంటల నుంచి 11:30వరకు, ఆనంద్‌బాగ్, సంతోషిమా కాలని, వినాయకనగర్, ఓల్డ్ సఫిల్‌గూడ, ఎన్ఎండీసీ కాల నీ, ఆనంద్‌బాగ్ ఈస్ట్, బ్యాంకు కాలనీ, తాళ్లబస్తీలలో విద్యుత్ పునరద్ధరణ పనులు, వివిధ మరమ్మతుల కారణంగా సరఫరాను నిలిపివేస్తున్నామన్నారు. ప్రజలు ఈ అంతరాయాన్ని గమనించి సహకరించాలని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో..

మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని 11కేవీ రామకృష్ణాపురం, ఆర్‌కేహెచ్ఎస్, శివపురం, సంతోషిమా నగర్, ఎన్ఎండీసీ కాలనీ, మీర్‌పేట్, మౌలాలి ఫీడర్ల పరిధిలో ఉదయం10 నుంచి 12గంటలవరకు సంతోషిమా నగర్, వినాయక్‌నగర్, ఓల్డ్ సఫిల్‌గూడ, ఎన్ఎండీసీ కాలనీ, ఈస్ట్ ఆనంద్‌బాగ్, బ్యాంక్‌కాలనీ, తాళ్లబస్తీలు. 10.30 నుంచి 11గంటల వరకు మీర్‌పేట్ తరుమలనగర్, సాయినగర్‌కాలనీ, ఎంఐ జీ, తిరుమలనగర్ మెయిన్ రోడ్డు.11 నుం చి 11.30 గంటల వరకు శివపురికాలనీ, వెస్ట్ ఆనంద్‌బాగ్ కాలనీలు. 11.30 నుంచి 12గంటల వరకు ఆర్ఎస్ పురం, బృందావన్‌కాలనీ, జీకే కాలనీ, అంతయ్యకాలనీ, సంతోష్‌కాలనీ, బాలాజీకాలనీలు. 11.30 నుంచి 1గంట వరకు వెంకటేశ్వరనగర్, హెచ్‌బీ కాలనీ, ఎల్ఐజీ, ఎంఐజీ, ఈడబ్ల్యూఎస్, ఇందిరానగర్, లక్ష్మినగర్, జేబీ గార్డన్. మధ్యాహ్నం 1నుంచి 1.30 గంట ల వరకు ఆర్‌కేహెచ్ఎస్ కాలనీ, సాయినాథ్‌పురం, ఏఎన్ కాలనీ, సాయినగర్. 1.30 నుంచి 2గంటల వరకు ఓల్డ్ మౌలాలి, రావునగర్, ఎస్‌పీ నగర్, హనుమాన్‌నగర్, డైమండ్ హిల్స్, గోపాల్‌నగర్, బాగ్ ఈ హై దరి, మహాలక్ష్మి టెంపుల్, కస్తూర్బినగర్, ఆండాల్‌నగర్. మధ్యాహ్నం2గంటల నుం చి 4 గంటల వరకు ఆర్‌కే నగర్, చాణిక్యపురి కాలనీ, వెస్ట్ ఆనంద్‌బాగ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.

మౌలాలి సబ్‌స్టేషన్ పరిధిలో..

కాప్రా, ఆగస్టు 2-మౌలాలి సబ్‌స్టేషన్ 11కేవీ మీర్‌పేట్ ఫీడర్ పరిధిలో మీర్‌పేట్ తిరుమలనగర్, శ్రీనగర్‌కాలనీ పార్టు, ఎంఐజీ, తిరుమలనగర్ మెయిన్ రోడ్డు ప్రాంతాల్లో శనివారం ఉదయం 10.30 గంటల నుంచి 11 గంటల వరకు, అలాగే 11 కేవీ వెంకటేశ్వరనగర్ ఫీడర్ పరిధిలోని వెంకటేశ్వరనగర్, హెచ్‌బికాలనీ ఫేజ్ -2, ఎల్ఐజీ, ఎంఐజీ, ఈడబ్లుఎస్, ఇందిరనగర్, లక్ష్మీనగర్, హెచ్‌బి కాలనీ కమ్యూనిటీహాలు వెనుకవైపు ప్రాంతాల్లో ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, 11కేవీ మౌలాలి ఫీడర్ పరిధిలోని ఓల్డ్ మౌలాలి, రావునగర్, ఎస్‌పీనగర్, హనుమాన్‌నగర్, డైమండ్ హిల్స్, గోపాల్‌నగర్, బాగ్ ఏ హైదరీ, మహాలక్ష్మీ టెంపుల్, కస్తూరిబానగర్ పార్టు, అండాల్‌నగర్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 1.30నుంచి 2 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ వెంకట్‌రెడ్డి తెలిపారు.

యువ ఇంజినీర్లదే దేశ భవిత

మేడ్చల్, ఆగస్టు 2: యువ ఇంజినీర్లపై దేశ భవిత ఆధారపడి ఉందని, సమాజ పురోగతి భాగస్వాములు కావాలని డీఆర్‌డీఎల్ కృత్రిమ మేధ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ నరేశ్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ 12వ స్నాతకోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ ఇంజినీర్లు తమ పొందిన పరిజ్ఞానాన్ని సమాజ హితం కోసం వినియోగించాలన్నారు. అనంతరం విజయవంతంగా ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్యాప్‌జెమిని

పట్టాలు అందుకున్న విద్యార్థులు

సంస్థ సెంటర్ హెడ్ ఉమా మహేశ్వర్‌రావు, సీఎంఆర్ చైర్మన్ గోపాల్ రెడ్డి, డైరెక్టర్ రాజిరెడ్డి, సీఈవో అభినవ్ రెడ్డి, ఐఎంఎస్ డైరెక్టర్ ఆలీ బేగ్, డీన్‌లు, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

అల్వాల్ ప్రాజెక్ట్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

మల్కాజిగిరి, ఆగస్టు 2: తల్లి ముర్రపాలు బిడ్డకు వ్యాధులు రాకుండా రక్షణ శక్తిని ఇస్తుందని డాక్టర్ సంతోష్‌కుమార్ అన్నారు. శుక్రవారం అల్వాల్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అంగన్‌వాడీ కేంద్రాలోల తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి, ఫార్మసిస్ట్ సౌందర్య, ఏఎన్ఎం సమత తదితరులు పాల్గొన్నారు.

- **కాప్రా:** కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లులకు తల్లి పాల ప్రాముఖ్యత పట్ల అవగాహన కల్పించడంతో పాటు గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఉమెన్, చైల్డ్ వెల్ఫేర్, డిసేబుల్డ్, సీనియర్ సిటిజెన్స్ విభాగం కాప్రా మండలం స్పెషల్ ఆఫీసర్ కృష్ణారెడ్డి పీహెచ్‌సీని సందర్శించి ఏఎన్‌సీ, సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ జి.రమాదేవి, డాక్టర్ సుప్రియ, సీడీపీఓ స్వాతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శైలజ, పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు గీత, శ్యాంసుందర్, పార్వతి, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

తల్లి ముర్రపాలు బిడ్డకు రక్షణ

చిన్నారులకు జేఈ వ్యాక్సిన్

మేడ్చల్ : మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా చిన్నారులకు జేఈ వ్యాక్సిన్ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని కౌన్సిలర్ కౌడె మహేశ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం రజని, అంగన్‌వాడీ టీచర్లు ఇందిర, ధనలక్ష్మి, ఆశా కార్యకర్తలు సునీత, వసంత తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ సెలూన్లకు వ్యతిరేకంగా పోరాడుతాం..

మల్కాజిగిరి, ఆగస్టు 2: కార్పొరేట్ సెలూన్లకు వ్యతిరేకంగా పోరాడుతామని అల్వాల్, కంటోన్మెంట్ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు అశ్విన్ నాయి అన్నారు. శుక్రవారం మచ్చ బొల్లారం డివిజన్‌లో ఏర్పాటు చేసిన కార్పొరేట్ సెలూన్‌కు వ్యతిరేకంగా నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అశ్విన్‌నాయి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం సెలూన్ నిర్వాహకులకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌నాయి, శ్రీనివాస్‌నాయి, నరసింహనాయీ, మల్లికార్జున్‌నాయీ, హన్మంతు నాయీ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల పాలిట వరం సీఎంఆర్ఎఫ్

శామీర్‌పేట, ఆగస్టు 2 : ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదల పాలిట వరమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. మూడుచింతలపల్లి మండలం కొల్తూర్ గ్రామానికి చెందిన టి.ఆంజనేయులు, జి.సవితలు అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స కోసం ఆర్థిక సాయం అదించాలని సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.41500, రూ.55000 చెక్కులను లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బి.నర్సింహాయాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

నేరేడ్‌మెట్, ఆగస్టు 2 : మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని వినాయకనగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. స్థానిక శివనగర్ ఫేస్ 2లో కొంతకాలంగా అంతర్గత రోడ్డు కోసం కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చి వినతి పత్రాన్ని అందజేశారు. కార్పొరేటర్ స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుని రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నారు. దీంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయంలో పూజలు

ఘట్‌కేసర్,ఆగస్టు2: పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని పోచమ్మ ఆలయ 2వార్షికోత్సవ సందర్భంగా ఆయలంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చైర్మన్ కొండల్‌రెడ్డి,గ్రామస్తులు సమక్షంలో ఆలయ పూజారులు వార్షికోత్సవ ప్రత్యేక హోమం నిర్వహించారు

బెల్ట్ షాపులపై దాడి

శామీర్‌పేట, ఆగస్టు 2 : బెల్ట్ షాపులపై శామీర్‌పేట పోలీసులు శుక్రవారం రాత్రి దాడులు నిర్వహించారు. మూడుచింతపల్లి మండలం కేశ్వాపూర్, తూంకుంట మున్సిపాలిటీ పరిధిలో పోతాయిపల్లిలో దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఇద్దరి వద్ద 20 లీటర్ల మద్యం లభ్యమైంది. ఇందుకు బాధ్యులపై కేశ్వాపూర్‌కు చెందిన మురుగంటి శ్రీనివాస్, పోతాయిపల్లికి చెందిన తీగుళ్ల నాగేశ్‌లను అరెస్ట్ చేసి, కేసు నమోదు చేశారు.

సమస్యలపై కార్పొరేటర్ సమీక్ష

అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

ఉప్పల్, ఆగస్టు 2: నాచారం డివిజన్ సమస్యలపై అధికారులతో కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఏఈ స్రవంతితో పలు అంశాలపై చర్చించారు. ఓల్డ్‌విలేజ్‌లో మంజూరు చేసిన నిధులు రెన్యువల్ చేయాలని, మంజూరు చేసిన ఎస్డీఎఫ్ ఫండ్స్ పనులు ప్రారంభమయ్యేలా చూడాలని సూచించారు. రైతు బజార్ పక్కన ప్రతిపాదించిన మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌కు కావాల్సిన సాయిల్‌టెస్ట్‌ను తక్షణమే చేపట్టాలని తెలిపారు. నాలా డీసిల్టింగ్, మ్యాన్యువల్ డీసిల్టింగ్ పనులు జరిగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 2: మొక్కల పెంపకంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధపెట్టాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు వెస్ట్ గాంధీనగర్ కాలనీ 2వ వీధిలో ఇంటింటికి మొక్కలను చైర్మన్ శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం రోడ్లకు ఇరువైపుల మొక్కలను నాటారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌శ్రీనివాస్‌గౌడ్,అధికారులు,సిబ్బంది ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బోడుప్పల్, ఆగస్టు2: ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం